క్లుప్తంగా

సబ్సిడీ కార్డుల పంపిణీ



వేల్పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం కింద రూ.500లకు అందజేస్తున్న గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించి సబ్సిడీ కార్డులను వేల్పూర్ మండలంలోని పలు గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అయ్యల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంజీవ్ యాదవ్, సీనియర్ నాయకులు భాజన్న, లడ్డు భాజన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



మాక్లూర్: మాణిక్ భండార్ గ్రామంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు రమావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. పలువురు యువకులు, పెద్దలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత మల్లారెడ్డి, అధికార ప్రతినిధి అశోక్ చవాన్, శివలాల్, బి.రాజేశ్వర్, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

హిందీ విషయ శిక్షణ కార్యక్రమం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ విషయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నందిపేట, మాక్లూర్, డొంకేశ్వర్ మండలాల ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి రాచర్ల గంగాధర్ మాట్లాడుతూ.. హిందీ భాష నేర్చుకోవడం తెలుగు భాష కంటే సులువన్నారు. మన జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. హిందీ భాషను విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా సరైన పద్ధతిలో నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గోపాల్, మండల ఇన్‌చార్జీలు జమీల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో నందిపేట విద్యార్థుల ప్రతిభ



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని గెలుపొందారు. జిల్లా కేంద్రంలోని అర్సుల్ రాజారాం స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ జిల్లా స్థాయి అండర్–14 విభాగంలో సిద్దు నాయక్(జావెలిన్ త్రో), శ్రీనిధిరాజ్ (లాంగ్ జంప్) మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించారు. నందిపేట మండల కేంద్రంలో వారిని బుధవారం పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవికిరణ్, పీఈటీలు వికాస్, నవీన్‌లు అభినందించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



ఆర్మూర్‌టౌన్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఏసీడీపీవో జ్యోతి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు నెలల చిన్నారులకు సామూహిక అన్న ప్రాశన కార్యక్రమం చేపట్టారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ అర్బన్ సూపర్‌వైజర్ వెంకట రమణమ్మ, టీచర్ రాజ్యలక్ష్మి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులకు మోక్షమెప్పుడో?

- సుంకెట్, తిమ్మాపూర్ మార్గంలోని వంతెనల వద్ద తారు పోయని కాంట్రాక్టర్
- బిల్లులు మంజూరు కాకపోవడంతో అసంపూర్తిగా వదిలివేసిన వైనం



సుంకెట్ మార్గంలోని వంతెన వద్ద తారు వేయకుండా వదిలేసిన రోడ్డు



వర్షపు నీటితో కోతకు గురైన వంతెన భాగం

మోర్తాడ్: రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో రెండు చోట్ల అసంపూర్తిగానే పనులు నిలిచిపోయాయి. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, సుంకెట్‌లకు వెళ్లే మార్గంలో చిన్నగా ఉన్న కల్వర్టులతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వంతెనలను నిర్మించడానికి రూ.1.75 కోట్లు మంజూరు చేశారు. తిమ్మాపూర్ వద్ద వంతెనకు రూ. కోటి, సుంకెట్ మార్గంలో వంతెనకు రూ.75లక్షలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ పార్టీ ప్రధాన నేతనే కాంట్రాక్టు పనులు దక్కించుకుని పనులు చేశారు. వంతెనను నిర్మించినా రెండు వైపులా రోడ్డును కలుపుతూ తారు పోయడం నిలిపివేశాడు. మట్టి పోసినా తారు వేయకపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో గుంతలు ఏర్పడి వాహనాలు దిగబడి పోతున్నాయి. సుంకెట్ వద్ద వంతెనకు ఒక వైపు కోత ఏర్పడింది. వాహనదారులు దీనిని గమనించకుండా వెళ్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. వంతెనలను నిర్మిస్తున్న సమయంలోనే బిల్లులను విడతల వారీగా చెల్లించాల్సి ఉంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో భారీ మొత్తంలో నిధులను విడుదల చేస్తూ ప్రొసీడింగ్‌లను ఇచ్చినా ఖజానాలో నిధులు లేకపోవడంతో బిల్లులు చెల్లించే పరిస్థితి కనిపించలేదు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉన్నా నిధుల కొరత తీవ్రంగా ఉంది. తనకు బిల్లులు వస్తేనే రోడ్డుపై తారు వేసి అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తానని కాంట్రాక్టరు చెబుతున్నారు. బిల్లులు ఎప్పుడు మంజూరవుతాయో పనులు ఏనాటికి పూర్తవుతాయో అర్థం కాని పరిస్థితి ఉంది.

బూత్‌కు 200 మందిని సభ్యులుగా చేర్పించాలి

- ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేశ్ పిలుపు



మాట్లాడుతున్న ఎంపీ గోడెం నగేశ్

కమ్మర్‌పల్లి: పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి పోలింగ్ బూత్‌కు 200 మంది చొప్పున సభ్యులుగా చేర్పించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేశ్ పిలుపునిచ్చారు. బుధవారం చౌట్‌పల్లిలో నిర్వహించిన బీజేపీ బాల్కొండ నియోజకవర్గ విస్త త స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల ను పార్టీ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కల్పించాలన్నారు. సభ్యత్వ నమోదులో అన్ని జిల్లాల కంటే నిజామాబాద్ జిల్లా ముందుందన్నారు. జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, సభ్యత్వ నమోదు ప్రముఖ్ శివ రాజ్ కుమార్, నియోజకవర్గ కన్వీనర్ మల్కనగారి మోహన్, నాయకులు చింత ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పీఎం మోదీని ఆదర్శంగా తీసుకోవాలి

భారత ప్రధాని నరేంద్ర మోదీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ గోడెం నగేశ్ పేర్కొన్నారు. బుధవారం చౌట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన మోదీ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మోదీ దేశానికి చేస్తున్న సేవలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రుద్రూర్: పోతంగల్ శివారు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. నంబర్ లేని ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు అధికారులు నిఘా పెట్టారు. ఇసుక తరలిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కోటగిరి పోలీస్ స్టేషన్ తరలించినట్టు పోతంగల్ తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు యజమానులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాధ్యులను బైండోవర్ చేస్తామన్నారు.

ఇళ్ల స్థలాలకు హద్దులు చూపించండి



వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నేత నన్నేసాబ్, చందూర్‌వాసులు

బోధన్: చందూర్ మండల కేంద్రం మర్రి బోగడ కాలనీలో తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చినా హద్దులు చూపించలేదని, వెంటనే హద్దులు చూపించాలని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసి బాధితులు వినతి పత్రం అందించారు. పార్టీ డివిజన్ ప్రతినిధి నన్నేసాబ్ మాట్లాడుతూ.. 2007లో గత ప్రభుత్వం 130 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇచ్చినా ఇప్పటికీ అధికార యంత్రాంగం హద్దులు చూపించలేదన్నారు. 20 మంది మాత్రమే ఇళ్ల స్థలాలు పొందిన వారు నివాసాలు ఏర్పాటు చేసుకోగా, మరో 20 మంది కాలక్రమంలో మృతి చెందారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. సాయిబాబా, భూమయ్య, సాయిలు, బాగవ్వ, గంగామణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

లంబోదరుడికి వీడ్కోలు



ఆలూర్‌లో విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న గ్రామస్తులు



రాంనగర్‌లో వేలం పాటలో రూ.21 వేలకు లడ్డూను దక్కించుకున్న సురేష్



నిమజ్జనానికి తీసుకొస్తున్న బాలుడు

గణేశ్ నిమజ్జనాల ఉత్సవం బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో రెండో రోజు బుధవారం కూడా కొనసాగింది. బ్యాండ్ బాజాలు, డప్పు వాయిద్యాల మధ్య గణపతిబప్పా మోరియా..జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ నిమజ్జనం కోలాహలంగా సాగింది. రోడ్లన్నీ నృత్యాలతో సందడిగా మారాయి. అనంతరం గ్రామంలోని బావులు, చెరువులలో భక్తిశ్రద్ధలతో వినాయకులను నిమజ్జనం చేశారు. గణేశ్ విగ్రహాల శోభాయాత్రలను చూసేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు. బుధవారం కూడా పలుచోట్ల లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పెద్దబజార్‌లో లడ్డూను దక్కించుకున్న బోండ్ల ఆనంద్ కుటుంబ సభ్యులు



నందిపేటలో నిమజ్జనానికి తరలిన వినాయకుడు



ఉత్తమ మండపాల నిర్వాహకులకు బహుమతులు ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య



ఆర్మూర్‌టౌన్: నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులు



గూండ్ల చెరువు వద్ద నిమజ్జన దృశ్యాలను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న ప్రజలు

అలరించిన ఆధ్యాత్మిక ఆర్కెస్ట్రా కార్యక్రమాలు

- తెల్లవారుజాము వరకు కొనసాగింపు
- గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



ప్రదర్శన ఇస్తున్న కళాకారిణి



రుద్రూర్ చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న గణేశ్ మండలి సభ్యులు



రుద్రూర్‌లో జాతరకు హాజరైన ప్రజలు

రుద్రూర్: మండల కేంద్రంలో 11 రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథులను బుధవారం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేష్ మండలి 74వ వార్షికోత్సవాన్ని జరుపుకోగా, అంగడి బజార్ నవయుగ గణేష్ మండలి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం నిమజ్జన శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. అర్ధరాత్రి గాంధీ చౌక్‌లో సార్వజనిక్ గణేషున్ని, అంగడిబజార్‌లో నవయుగ వినాయకున్ని, శ్రీ కృష్ణ మందిరం సమీపంలో శ్రీ కృష్ణ గణపతి శోభాయాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. తెల్లవారుజాము వరకు ఆధ్యాత్మిక, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయ నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అంగడి బజార్‌లో జాతర సాగింది. బుధవారం ఉదయం మళ్లీ ప్రారంభమైన శోభాయాత్ర మధ్యాహ్నం ముగిసింది. స్థానిక చెరువులో సార్వజనిక్, నవయుగ, శ్రీ కృష్ణ గణేష్ మండలి వినాయకులను నిమజ్జనం చేశారు.

లడ్డూ ప్రసాదానికి పోటాపోటీ

గణపతి పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాలను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. సార్వజనిక్ గణేషుని చేతిలో ఉన్న లడ్డూ ప్రసాదాన్ని రూ.27,101లకు బోధన్‌కు చెందిన అడపా కిరణ్, పాదం వద్ద ఉంచిన లడ్డు ప్రసాదాన్ని రూ.22,333లకు ఇందూర్ అనంత్‌కుమార్ వేలం పాటలో సొంతం చేసుకున్నారు. నవయుగ గణేష్ మండలి లడ్డూ ప్రసాదాన్ని రూ.30వేలకు గంగోని ప్రవీణ్, మరో లడ్డును రూ.12వేలకు ఆదిలాబాద్ బాపురెడ్డి దక్కించుకున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాస రచన పోటీలను పర్యవేక్షిస్తున్న ఎంఈవో తదితరులు

బాల్కొండ: బాల్కొండమండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు స్వచ్ఛతహి పై వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంఈవో రాజేశ్వర్ పర్యవేక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగులో సస్యరక్షణ చర్యలు



ఏర్గట్లలో తోటను పరిశీలిస్తున్న అధికారులు

మోర్తాడ్: ఇటీవల కురిసిన వర్షాలకు తోడు మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆయిల్‌పామ్ తోటలలో రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ బండారి శ్రీనివాస్ సూచించారు. బుధవారం ఏర్గట్ల మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ తోటలను ఆయన పరిశీలించారు. రైతులు పంటను కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల ఉద్యానవనశాఖ అధికారి వినాయక్ పాల్గొన్నారు.

కనుల పండువగా జెండా ఉత్సవాలు



వెల్మల్‌లో జెండాను ఊరేగిస్తున్న భక్తులు

నందిపేట్(ఆర్మూర్): వెల్మల్‌లో జెండా బాలాజీ ఉత్సవాలు బుధవారం కనుల పండువగా జరిగాయి. గ్రామమంతా గోవిందా నామస్మరణతో మార్మోగింది. బాలాజీ ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా జెండాను ఆలయంలో ఉంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
స్క్రీన్-2 –	ఎఆర్ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
స్క్రీన్-3 –	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపిషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	35–చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35–చిన్నకథ -4.00,7.05,10.10
స్క్రీన్-4	స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	90,600
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్

సమాచారం

■ నేడు రుద్రూర్‌లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

రుద్రూర్: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రుద్రూర్ ఏడీఈ రవికుమార్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. రుద్రూర్ సబ్ డివిజన్ పరిధిలోని కోటగిరి, వర్ని, చందూర్, పోతంగల్, రుద్రూర్ వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

■ నేడు నిరసనలు, ధర్నాలకు పిలుపు

ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు బుధవారం పిలుపునిచ్చారు. ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాదు రూరల్ మూడు నియోజకవర్గాల పరిధిలో గల అన్ని మండల కేంద్రాలలో తహసీల్ కార్యాలయాల ఎదుట నిరసన, ధర్నా ఉంటుందని, అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసే కార్యక్రమాన్ని రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు ప్రభాకర్, ఇట్టడి లింగారెడ్డి, నూతుల శ్రీనివాస్ రెడ్డి, దేగాం యాదాగౌడ్, దేవరాం, తిరుపతిరెడ్డి కోరారు.

■ 20న ఉద్యోగమేళా

నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ ఉద్యోగాల కోసం ఈనెల 20న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎంఆర్ షాపింగ్ మాల్, బీఎఫ్ఐఎల్ కంపెనీల వారు నిజామాబాద్, మేడ్చల్‌లో ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతున్నారని అన్నారు. ఇందులో భారత్ మనీ ఆఫీసర్, ఫ్లోర్ సూపర్‌వైజర్, సేల్స్‌మన్, రిసీవింగ్ స్టాఫ్, సెక్యూరిటీ స్టాఫ్, ఐటీ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయని, వీటికి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 9581768413, 9948748428, 6305743423, 7702259070 నంబర్లను సంప్రదించాలన్నారు.

■ 20 నుంచి పీజీ పరీక్షలు

నిజామాబాద్‌అర్బన్: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ పీజీ మొదటి సంవత్సరం పరీక్షలు ఈనెల 20 నుంచి ప్రారంభమవుతాయని కో–ఆర్డినేటర్ రంజిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు తీసుకు రావాలన్నారు. పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని అన్నారు. మరిన్ని వివరాలకు 7382929612 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ట్రాన్స్‌జెండర్లపై దాడి

నవీపేట: మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో నిజామామాద్‌కు చెందిన ముగ్గురు ట్రాన్స్‌జెండర్లపై దాడి జరిగింది. వీరు ఆటోలో మంగళవారం సాయంత్రమే నవీపేటకు వచ్చారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలు జరగడంతో గణేష్ మండపాల దగ్గర నృత్యాలు చేసి కొద్దిమేర డబ్బులు వసూలు చేశారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ట్రాన్స్ జెండర్లపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.